నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, సెప్టెంబర్ 13 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని 11 కేవీ అంజుమన్ ఫీడర్,11 కేవీ బజార్‌ఘాట్ ఫీడర్,11 కేవీ ప్రశాంత్‌నగర్ ఫీడర్,11 కేవీ ఎన్ఎస్ఎఫ్ కాలనీ ఫీడరర్,11 కేవీ కాకతీయనగర్ ఫీడర్,11 కేవీ మెహిదీపట్నం ఓవర్‌హెడ్ ఫీడర్,11 కేవీ జీహెచ్ఎంసీ పార్కుఫీడర్,11 కేవీ శాంతినగర్ ఫీడర్,11 కేవీ పెన్షన్‌పురా ఫీడర్,11 కేవీ సాలెనగర్ ఫీడర్,11 కేవీ ఆదిత్యనగర్ ఓవర్‌హెడ్ ఫీడర్,11 కేవీ కులీకుతుబ్‌షా టూంబ్స్ ఫీడర్ ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

గోల్నాకలో కుట్టుశిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ

అంబర్‌పేట, సెప్టెంబర్ 13: సయోధ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గోల్నాకలో మహిళల కోసం ఏర్పాటు చేయనున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా సయోధ్య ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ వరలక్ష్మి మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ శిక్షణ పొందడానికి 50 మంది మహిళలు ముందుకొచ్చారని చెప్పారు. టైలరింగ్ నేర్చుకొని ఉపాధి పొందవచ్చన్నారు. అలాగే జ్యూట్ బ్యాగుల శిక్షణ కూడా నేర్చుకున్నవారికి ఆర్డర్లు ఇప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు దేవేందర్, ధనలక్ష్మి, వసంత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు చేపట్టండి

జీహెచ్ఎంసీ కమిషనర్‌కు సమస్యలను వివరిస్తున్న ఎంఐఎం కార్పొరేటర్లు

మెహిదీపట్నం సెప్టెంబర్ 13: ప్రజలకు మౌలిక సదుపాయాల కోసం అభివృద్ధి పనులను చేపట్టాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు,నానల్‌నగర్,షేక్‌పేట్ కార్పొరేటర్లు ఎండీ.ననీరుద్దీన్,రాషీద్ ఫర్హాజుద్దీన్‌లు జీహెచ్ఎంసీ కమిమీషనర్ ఆమ్రాపాలిని కోరారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్‌తో సమావేశమై పలు అభివృద్ధి పనులపై చర్చించారు. కార్వాన్,జూబ్లీహిల్స్ నియోజకవర్గాలలో అభివృద్ధి పనుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా చూడాలని కోరారు.

గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌ను హౌస్ అరెస్టు చేసిన నల్లకుంట పోలీసులు

బాగ్‌అంబర్‌పేట,అంబర్‌పేట కార్పొరేటర్లు బి.పద్మావెంకటరెడ్డి,ఇ.విజయ్‌కుమార్‌గౌడ్‌ను హౌస్ అరెస్టు చేసిన అంబర్‌పేట పోలీసులు

కాంగ్రెస్‌ది రౌడీ రాజకీయం

బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు

-ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా పోలీసుల పహారా

అంబర్‌పేట/చిక్కడపలి, సెప్టెంబర్ 13: మాజీ మంత్రి టి.హరీష్ రావు పిలుపు మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ముట్టడికి తరలివెళ్తారనే నేపథ్యంలో అంబర్‌పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్టు చేశారు. నల్లకుంటలోని తన నివాసంలో ఉన్న గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌ను నల్లకుంట పోలీసులు ఉదయాన్నే వచ్చి హౌస్ అరెస్టు చేశారు. అలాగే అంబర్‌పేట పటేల్‌నగర్‌లో కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్‌ను, బాగ్‌అంబర్‌పేట డివిజన్ సీఈ కాలనీలో ఉంటున్న కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డిని కూడా అంబర్‌పేట పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. వారి వారి ఇండ్ల ముందు పోలీసు పహారాను ఏర్పాటు చేశారు.

రాజకీయంగా ఎదుర్కోలేక..

రాజకీయంగా ఎదుర్కొలేక కాంగ్రెస్ గుండా రాజకీయం చేస్తోందని అందులోభాగంగానే బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,శ్రేణులపై దాడులు చేస్తున్నారని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ మండిపడ్డారు. శేరిలింగంపల్లిలోని ఎమ్మెల్యే అరెపూడి గాంధీ ఇంటి వద్ద సమావేశానికి వెళ్లడానికి ప్రయత్నించిన ముఠా జయసింహను శుక్రవారం హస్ అరెస్టు చేశారు. గాంధీ నగర్‌లో ఆయన ఇంటి వద్ద పోలీలు మోహరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో ఆయన మాట్లాడారు. పీఏసీ చైర్మన్ పదవి ప్రతి పక్షంలో ఉన్న నాయకులు ఇస్తారు. కానీ ఈ ప్రభుత్వం ఫిరాయింపు ఎమ్మెల్యేకు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కాశిక్ రెడ్డి పై దాడికి పాల్పడిన వారందరిన్ని అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు వై.శ్రీనివాస్, శ్యామ్ యాదవ్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మీడియా ఇన్‌చార్చి ప్రభాకర్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, దీన్‌దాయళ్ రెడ్డి, శివముదిరాజ్,, సుధాకర్ గుప్తా, అరుణ్, ప్రవీణ్ తదిరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహ, పార్టీ నాయకులను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

ప్రెస్ మీట్ పెట్టకుండా అడ్డుకున్న పోలీసులు..

ముఠా జయసింహ ఆయన అపార్ట్‌మెంట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంను కూడా పోలీసులు అడ్డుకున్నారు. కొద్దిసేపు జయసింహకు, పోలీసులకు వాగ్వాదాం చోటు చేసుకుంది.

వ్యతిరేకతను మూటకట్టుకున్న కాంగ్రెస్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటకట్టుకున్నది. ఇది ప్రశ్నించిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులపై నిర్బంధం కొనసాగిస్తుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నగేశ్ ముదిరాజ్ మండిపడ్డారు. అనంతరం బీఆర్ఎస్ నాయకుడు నగేశ్‌ను హౌస్ అరెస్ట్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నగేశ్

గోల్కొండ ఏరియా ఆస్పత్రికి సిబ్బంది కేటాయింపు

మెహిదీపట్నం సెప్టెంబర్13:ప్రజలకు ఉత్తమ వైద్యసేవలు అందించాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. శుక్రవారం గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో సిబ్బంది కొరతపై ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్‌ను స్థానికులు కలిసి ఫిర్యాదు చేశారు.దీనికి స్పందించిన ఎమ్మెల్యే వెంటనే వైద్య,ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడటంతో పాటు ,ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు స్పందించారు. ఆస్పత్రిలో 11 మంది డాక్టర్లు,నలుగురు స్టాఫ్‌నర్సులు,ఫార్మాసిస్ట్‌లను వెంటనే వైద్య ,ఆరోగ్య శాఖ అధికారులు కేటాయించారు.

నగరాన్ని పచ్చదనంతో పెంపొందించాలి

చిక్కడపల్లి,సెప్టెంబర్ 13:నగరంలో పచ్చదనంతో పెంపొందించాలని జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ పంకజ అన్నారు. 'ఎక్ పేడ్ మాకే నామ్' కార్యక్రమంలో భగంగా శుక్రవారం అడిషన్ కమిషనర్ పంకజ ఇందిపార్కులో చీఫ్ హార్టికల్చర్ ఆఫీసర్ సునంద, స్థానిక కార్పొరేటర్ రచనశ్రీ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో పచ్చదనంతో పెంపొందించి నగర పౌరులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూబీడీ డైరెక్టర్ శ్రీనివాస్ రావు, అధికారులు తదితరలు పాల్గొన్నారు.

14,15 తేదీల్లో ఉచిత కంటి వైద్య శిబిరం

చిక్కడపల్లి,సెప్టెంబర్13: డాక్టర్ ఎ.రామచంద్రన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 14,15 తేదీల్లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని హైదరాబాద్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ఎ. వెంకటాచలం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బర్కత్‌పూర డిపో రోడ్డు లో ఉన్న హైదరాబాద్ కంటి ఆసుపత్రిలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత శిబిరం కొనసాగుతుందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR

A.S. No. 76 of 2016

Between:

1.A.P.I.I.C. Limited rep. by its General Manager (Law)
Having office situated at 5-9-58/B, Parishram Bhavanam, Fateh Maidan Road, Basheer Bagh, Hyderabad,

2.T.S.I.I.C. Limited rep. by its General Manager (Law)
Having office situated at 5-9-58/B, Parishram Bhavanam, Fateh Maidan Road, Basheer Bagh, Hyderabad ..Appellants

AND

Mohammed Rafeeq S/o Mohd. Mahboob,
Aged about: 48 years, Occ: Busienss, R/o H.NO.18-7-316/17, Kotla Allijah, Hyderabad ...Respondent No.1

Please take notice that the above named Appellant filed the above appeal against the Judgment & Decree dt. 27-8-2010 passed by the learned I Addl. Junior Civil Judge, R. R. District in O.S.No. 2824/2006. AS the notices sent by the court you are avoiding to receive the same and appear before the said court, after amending the cause title and filing of neat copy.

Since you are avoiding to receive notices in the above appeal the Hon'ble Court was pleased to order notice for your appearance by way of substitute service to appear before the said Court on 23-09-2024 at 10.30 A.M.

Please take notice that the above A.S.o.76 /2016 stands posted for your appearance on 23-09-2024 at 10.30 A.M. Therefore, you (i.e.,) Respondent No.1 is hereby directed to appear before the said Court on the said date and time mentioned above, either in person or through an Advocate failing which the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//

Sd/- **K. SRINIVASA RAO, Advocate**
R/o Plot No: 275, Radha Rani Nilayam, Adj: Gouthamngar Water Tank, Malkajgiri, Hyderbad-47. **Mobile No: 9440630257.**
Counsel for Appellant.

ఎంత ఎదిగినా..ఒదిగి ఉండాలి

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,మంత్రులు

రవీంద్రభారతి,సెప్టెంబర్ 13: పొన్నం సత్తయ్య గౌడ్ కుటుంబం సంస్కృతి ,సంప్రదాయాలను పాటించే ఉమ్మడి కుటుంబానికి నెలవు అని , పొన్నం సత్తయ్యగౌడ్ మాములు రైతుగా ఉండి ముంబైలో పనులు చేసి తన పిల్లలకు మంచి విద్యా బుద్ధులు చదివించి మంచి ప్రయోజకులను చేసిన గొప్ప మానవతావాదని శాసన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు.శుక్రవారం రవీంద్రభారతిలో పొన్నం సత్తయ్యగౌడ్ 14వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు జూపల్లి కృష్ణారావు,దుద్దిళ్ళ శ్రీధర్‌బాబులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి పొన్నం సత్తయ్యగౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా సినీ గేయ రచయిత , ఆస్కార్ అవార్డు గ్రహిత చంద్రబోస్, కళాకారులు కొమురమ్మ, మొగులయ్యలకు పొన్నం సత్తయ్య గౌడ్ జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు.ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ కుటుంబాలు విచ్ఛినమవుతున్న తరుణంలో పొన్నం సత్తయ్యగౌడ్ విలువలతో కూడిన జీవనాన్ని గడిపి కుమారులను మంచి ప్రయోజకులగా తీర్చిదిద్దిన గొప్ప మానవతావాదని, ఆయన పేరు మీద జీవన సాఫల్య పురస్కారం అందజేయడం అభినందనీయమన్నారు.

మంత్రులు మాట్లాడుతూ .. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని ఆయనను చూసి నేటి సమాజం తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం అశోక్‌గౌడ్, పొన్నం రవిచంద్రగౌడ్ ,సిరిసిల్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నటి ప్రభావతికి సావిత్రి-వంశీ జాతీయ పురస్కారం

వంశీ ఆర్ట్ థియేటర్స్ 53 వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో సహజ నటి సావిత్రి గ్రంథావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణిదేవి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రంథాన్ని ఆవిష్కరించారు.

అనంతరం రంగస్థల నటి సురభి ప్రభావతికి మహానటి సావిత్రి-వంశీ జాతీయ పుస్కారాన్ని అందజేశారు. - చిక్కడపల్లి

పేద ప్రజలకు అన్యాయం చేస్తే ఊరుకోం

గోల్నాక: హైదరాబాద్ నగరం అభివృద్ధి పేరుతో మూసీ పరీవాహక ప్రాంతాల్లో నివసిస్తున్న బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తే ఊరుకోబోమని సీపీఎం అంబర్ పేట జోన్ కన్వీనర్ ఎం.మహేందర్ హెచ్చరించారు. శుక్రవారం అంబర్‌పేట మూసీ పరీవాహక ప్రాంతాల బాధితులతో కలిసి అంబర్ పేట తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలను భయాందోళనలకు గురి చేయొద్దని అంబర్ పేట తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మకు నైవేద్యం పుస్తకావిష్కరణ

గోవాడ క్రియేషన్స్, హైదరాబాద్ ఆధ్వర్యంలో క్రీ.శే గోవాడ మల్లీశ్వరి నాటక పోటీలు-2024, బహుమతి ప్రదానోత్సవం,అమ్మకు నాటక నైవేద్యం బహుమతి పొందిన నాటికల సంకలనం ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం రవీంద్ర భారతిలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా మాడభూషి దివాకరబాబు ,సభా అధ్యక్షులుగా స్వరాజ్ కుమార్ భట్టు,నాటక ,సినీమా రచయిత డాక్టర్ కోట్ల హనుమంతరావులు , గొర్లి శ్రీనివాసరావు తదితరులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి మల్లీశ్వరి చిత్రర పటానికి పూలమాలలు వేసి పలువురికి బహుమతులను ప్రదానం చేసి, అమ్మకు నాటక నైవేద్యం పుస్తకాన్ని ఆవిష్కరించారు. -రవీంద్రభారతి,



అలరించిన సినీ సంగీత విభావరి

సెవెన్ హిల్స్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో నిర్వహించిన సినీ సంగీత విభావరి పలువురిని అలరించింది. గాయనీ గాయకులు ఆమని, షాలిని, ఆనందలక్ష్మి, రమేష్, సుభాష్, నాగరాజు, శ్రీధర్, ఉదయ్‌కుమార్, నందు, రవిచంద్ర తదితరులు ఆలపించిన మధురగీతాలు రజింప చేశాయి. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త గుదిబండి వెంకటరెడ్డి పాల్గొని గాయనీ గాయకులను సత్కరించారు. రహమాన్, వి ఏడుకొండల రావు తదితరులు పాల్గొన్నారు. -చిక్కడపల్లి సెప్టెంబర్ 13

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుచేయాలి

కాచిగూడ,సెప్టెంబర్ 13: ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన బీసీ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయాలని ఓబీసీ ఉద్యోగుల సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు వి.దానకర్ణాచారి డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దానకర్ణాచారి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణనకు జీఓను జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు.

NOTICE

"The general public are hereby informed that my client Zareena Ishrath & Mohammed Sujath Khan have entered into an agreement of sale with P.Sree Lakshmi Mohan and 3 others (Legal Heirs of Late P. Ram Mohan Rao) all R/o. 10-3-716, Vijayanagar Colony, Hyderabad to purchase House No. 1813RT, GHMC No. 10-3-716, admeasuring 270 square yards, situated at Mallepally, Vijaynagar Colony, Hyderabad and has paid substantial amount towards advance part sale consideration. If any body having any claims or objections in respect of the above transaction or property may contact me at my office along with all relevant documents within 7 days from the date of this notice failing which my client shall proceed with sale transaction with above person, thereafter no claims will be entertained and which are not binding on my client".

Sd/- DUGGU UMA MAHESHWAR
ADVOCATE
Flat No. 303, Falcon's Crest Apartment, H.No. 5-1-561, Syed Jung Lane, Bank Street, Troop Bazar, Kothi, Hyderabad Mobile # 9949224725
mahesh9duggu@gmail.com

మహేష్‌నగర్ కాలనీలో ప్రత్యేక పూజలు

గుడిమల్కాపూర్ మహేష్‌నగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక ప్రతిమ వద్ద శుక్రవారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు.

నేడు అన్నదానం: మహేష్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అన్నదానం చేపట్టనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో..

ప్రసిద్ధిగాంచిన కరీంనగర్ జిల్లాలోని కొండగట్టు అంజనేయస్వామిని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీర్‌పూర్ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ మాజీ చైర్మన్ గోనె ప్రదీప్‌రావు, బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌రావు,సతీశ్,నర్సింహ తదితరులు దర్శించుకున్నారు. అంతకుముందు ఎమ్మెల్యేను ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.- కాచిగూడ

పుట్‌పాత్‌పై వ్యక్తి మృతి

కాచిగూడ,సెప్టెంబర్ 13: అనారోగ్యంతో పుట్‌పాత్‌పై వ్యక్తి మృతి చెందాడు.కాచిగూడ ఎస్సై హెచ్.నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తి(50)కాచిగూడ రైల్వేస్టేషన్ వెనుకభాగంలో గల పుట్‌పాత్‌పై అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

సూట్‌కేస్ తిరిగి అప్పగింత

అంబర్‌పేట, సెప్టెంబర్ 13: ఆటోలో మరిచిపోయిన ఓ విద్యార్థి సూట్‌కేసును తిరిగి ఆ విద్యార్థికి అప్పగించిన ఘటన నల్లకుంట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం... చిత్తూరు పలమనేరుకు చెందిన విద్యార్థి షేక్ సిద్ధిఖి శుక్రవారం హిమాయత్‌నగర్ నుంచి నల్లకుంటకు ఆటోలో ప్రయాణం చేశాడు. అదే ఆటోలో తన సూట్‌కేసును మరిచిపోయాడు. అందులో రూ.60వేలు, ఒక బంగారు ఉంగరం ఉంది. వెంటనే అతను నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్‌రావు హెడ్‌కానిస్టేబుల్ రాజు, కానిస్టేబుళ్లు వినోద్, నాగార్జున, రోహిత్‌తో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ఆటోను వెతకడానికి పంపించారు. వారు తమ చాకచక్యంగా ఆటోను కనిపెట్టి సూట్‌కేసును స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉన్న రూ.60వేలు, బంగారు ఉంగరాన్ని ఓయూ ఏసీపీ జగన్, ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్‌లు బాధితుడు షేక్ సిద్ధిఖి కి అప్పగించారు.

లంబోదరుడికి పూజలు.. అన్నదానాలు

అబిడ్స్: అమర్‌నగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మండపం వద్ద వినాయకుడికి పూజలు నిర్వహించిన కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఠాకూర్ అమర్‌సింగ్

అంబర్‌పేట: నందనవనం కాలనీలో .. కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, బీజేపీ నేత ఇ.అజయ్‌కుమార్

చిక్కడపల్లి: జవహర్‌నగర్ దీపకళ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు

అంబర్‌పేట, సెప్టెంబర్ 13: అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. నియోజకవర్గంలోని కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట తదితర డివిజన్లలోని బస్తీలు ,కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపాల వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నారు. జోరుగా అన్నదానాలు చేస్తున్నారు.

విశేష పూజలు....

కాచిగూడ: నింబోలిఅడ్డా శ్రీ సాయి గణేశ్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు బద్దుల సత్యనారాయణయాదవ్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరునికి నిర్వాహకులు బీఆర్ఎస్ నాయకుడు ఓం ప్రకాశ్‌యాదవ్,డాక్టర్ శిరీషాయాదవ్, రవీందర్‌యాదవ్, జగ్గుయాదవ్,లల్లూయాదవ్,అనిల్‌యాదవ్,తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు.

జవహర్‌నగర్ దీపకళ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

చిక్కడపల్లి: జవహర్‌నగర్ దీపకళ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంటపంలో నిర్వాహకులు ఎస్‌టీ ప్రేమ్ ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని శుక్రవారం ఎమ్మెల్యే ముఠాగోపాల్ దర్శించుకున్నారు.ప్రత్యేక పూజలు చేశారు.

శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో..

నగరంలో ప్రసిద్ధి గాంచిన ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో స్వామి వారి నవరాత్రి మహోత్సవం సందర్భంగా స్వామి వారికి శుక్రవారం స్వామి వారికి పుష్పయాగం, పాలవెల్లి పందిరి తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

అంబర్‌పేట: బతుకమ్మకుంటలో వినాయకుడికి పూజలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి

కాచిగూడ: వినాయక పూజలో..సత్యనారాయణయాదవ్,ఓం ప్రకాశ్ యాదవ్,డాక్టర్ శిరీషాయాదవ్,రవీందర్‌యాదవ్,తదితరులు

కాచిగూడ: నింబోలిఅడ్డాలో పూజలు చేస్తున్న ఎంపీ కాంటెస్టెడ్ అభ్యర్థి మాధవీలత,కేసరి నర్సింగ్‌రావు

అబిడ్స్: ఆర్‌కేపేట్ బొడ్రాయి అమ్మవారి ఆలయం వద్ద ..

మెహిదీపట్నం: ప్రశాంత్‌నగర్‌లో పూజలలో పాల్గొన్న ఠాకూర్ జీవన్‌సింగ్,బీఆర్ఎస్ నాయకులు వసంత్‌రెడ్డి

మెహిదీపట్నం: గోల్కొండ ఇబ్రహీంబాగ్‌లో గణేష్ మండపాలల్లో దక్షిణ,పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్,సంఘసేవకులు



చిక్కడపల్లి: లక్ష్మీ గణపతి స్వామి దేవాలయంలో..

నందనవనం కాలనీలో ..ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అబిడ్స్: మల్లేపల్లిలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో

బాలాపూర్ వినాయకుడికి పూజలు నిర్వహించిన చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ తదితరులు - అబిడ్స్

మహా గణపతి సన్నిధానంలో..ముజీబ్ హుస్సేని

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేని ఖైరతాబాద్ మహా గణపతి ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. - సుల్తాన్‌బజార్